హైదరాబాద్‌లో మజ్లిస్ విజయాన్ని ఆపలేరు


ఎన్నికల ప్రచారంలో అసదుద్దీన్ ఒవైసీ


కార్వాన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌసర్

చార్మినార్: హైదరాబాద్‌లో మజ్లిస్ విజయాన్ని ఎవ రూ ఆపలేరని ఆ పార్టీ అధినేత, ఎంపీ అభ్య ర్థి అసదుద్దీన్ ఒవైసీ ధీమా వ్యక్తం చేశారు. పాత బస్తీలోని ఫతేదర్వాజ, కుమార్‌వాడి, ఘాజీబండ, అలీనగర్ తదితర ప్రాంతాల్లో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఈసారి కూడా తనను గెలిపించేందుకు అన్ని వర్గాల ఓటర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. కాం గ్రెస్ పార్టీ తమకు పోటీయే కాదని, ఇక బీజేపీ అభ్యర్థి ఇటీవలే రాజకీయాల్లోకి వచ్చి హైద రాబాద్ మొ త్తం తనకే తెలుసంటూ స్థానిక ఓట ర్లను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తోందన్నారు. హైదరాబాద్ ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. ఆయన వెంట ఆ పార్టీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మజ్లిస్ ప్రజల పార్టీ

గోల్కొండ: ప్రజలకు సేవ చేసేందుకే మజ్లిస్ పార్టీ ఆవిర్భవించిందని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహి యుద్దీన్ అన్నారు. ముఖ్య నాయకులు, కార్పొరేట ర్లతో ఆదివారం కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మజ్లిస్ ప్రజల పక్షాన ఉంటూ సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. అందువల్లే ప్రజలు ఆదరి స్తున్నారని పేర్కొన్నారు. దేశంలో దళితులు, మైనార్టీ లపై దాడులు జరిగిన సందర్భంలో అసదుద్దీన్ ఒవైసీ ప్రధానిని ప్రశ్నించారని గుర్తు చేశారు. మరోసారి హైదరాబాద్ ఎంపీగా గెలిపించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో కార్పొరే టర్ మహ్మద్ నసీరుద్దీన్, నాయకులు ఆరూన్‌ఫరాన్, వజీఉజ్జమా, అజీజ్‌ఖాన్ పటాన్ ఉన్నారు.


ప్రచారం చేస్తున్న అక్బరుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే జఫర్ హుస్సేన్ మేరాజ్

భారీ మెజార్టీతో గెలిపించండి

యాకుత్‌పురా: పాతబస్తీ అభివృద్ధికి కృషి చేస్తున్న అసదుద్దీన్ ఓవైసీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ పార్టీ శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ కోరారు. తన కుమారుడు నురుద్దీన్ ఒవైసీతో కలిసి యాకుత్‌పురా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. తలాబ్‌కట్టా, భవానీనగర్, షాజహాన్ ఫంక్షన్‌హాల్, చాచాగ్యారేజ్, నషేమన్‌నగర్, సిద్దీఖీనగర్, రైల్వే ట్రాక్ ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహిస్తూ మజ్లిస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. బస్తీల్లో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ఆయన వెంట యాకుత్‌పురా ఎమ్మెల్యే జఫర్ హుస్సేన్ మేరాజ్, యాకుత్‌పురా పార్టీ ఇన్‌చా ర్జి యాసర్ అరాఫత్, కార్పొరేటర్లు నస్రీన్ సుల్తానా, డాక్టర్ సమీనా బేగం, నాయకులు, కార్యకర్తలు, స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'మజ్లిస్, బీజేపీ తోడుదొంగలు'

అబిడ్స్: మజ్లిస్, బీజేపీ పార్టీలు తోడుదొంగలని హైదరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని మంగళ్‌హాట్, రహీం పురా, అప్పర్‌ధూల్‌పేట్ శివలాల్‌నగర్ ప్రాంతాల్లో ఆదివారం ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ రెండు పార్టీలు మతం పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారే తప్పా అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పడం లేదన్నారు. గత బీఆర్ఎస్ హయాంలోనే పాతబస్తీ అభివృద్ధి చెం దిందని, తనను గెలిపిస్తే ఆదర్శ హైదరాబాద్‌గా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో నాయ కులు హెచ్‌కుమార్, దినేశ్ సింగ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీశైలం హెచ్.విద్య, రవికుమార్, రాజేం ద్ర, వాసు, మూర్తి, లోకేశ్, శోభ, శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న గడ్డం శ్రీనివాస్ యాదవ్

'ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీకి ఓటమి తప్పదు'


ప్రచారం చేస్తున్న పోల్కం శ్రీనివాస్ తదితరులు

అబిడ్స్: పదేళ్లుగా ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో ఓటమి తప్పదని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్‌ప్రధాన కార్యదర్శి , రాష్ట్ర మేరు సంఘం యువజన అధ్యక్షుడు పోల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. గాంధీభవన్ నుంచి ఆదివారం భారీ ప్రదర్శనగా వెళ్లి సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి ప్రాం తాల్లో ప్రచారం నిర్వహించారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తే టీఆర్ఎస్, బీజే పీలు తట్టుకోలేకే కాంగ్రెస్‌పై అసత్య ప్రచారానికి దిగుతున్నాయని మండిపడ్డారు. కులస్తులతో పాటు అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్‌ను భారీ మెజా ర్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్య క్రమంలో ఆదిమూలం శంకర్, పోల్కం వినయ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

హోటల్స్, బేకరీల్లో తనిఖీ

కరాచీ బేకరీలో గడువు ముగిసిన ఆహార పదార్థాల గుర్తింపు

గన్‌ఫౌండ్రీ: హైదరాబాద్‌లోని పలు హోటల్స్, బేకరీల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆదివారం తనిఖీలు నిర్వహించారు. ఎంజేమార్కెట్ చౌరస్తాలోని అంత ర్జాతీయ గుర్తింపు పొందిన కరాచీ బేకరీలో గడువు తేదీ ముగిసిన పదార్థాలను గుర్తించారు. ఇందులో రూ.5200 వేల విలువైన బిస్కెట్లు, మిఠాయిలు, చాక్లెట్ కేకులు, రస్క్, బన్నులు ఉన్నాయి. అంతే గాకుండా పలు ఆహార పదార్థాలపై లేబుల్ లేని ఉత్పత్తులను గుర్తించారు. ఫుడ్‌సేఫ్టీ నిబంధనల ఉల్లంఘనల నేపథ్యంలో కరాచీ యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు.


కరాచీ బేకరీలో తనిఖీ చేస్తున్న ఫుడ్‌సేఫ్టీ అధికారులు

కార్వాన్‌లో కాంగ్రెస్ ప్రచారం


ప్రచారంలో కురాకుల కృష్ణ తదితరులు

గోల్కొండ: కార్వాన్, గుడిమల్కాపూర్ డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ ఏ–బ్లాక్ అధ్యక్షుడు కురాకుల కృష్ణ నాయకులతో కలిసి ఆదివారం ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పార్టీ కరపత్రాలు అందజే శారు. ఆ అనంతరం ఆయన మాట్లాడుతూ చేతి గుర్తుకు ఓటు వేసి వలిఉల్లాసమీర్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయన వెంట రామ్‌కు మార్, షకీలా, వెంకటకృష్ణ, గోవర్ధన్‌రెడ్డి, ఏ.చం ద్రశేఖర్, ఎం.రఘుపాల్‌రెడ్డి, చంటిబాబు, అనిత, సుజాత, లక్ష్మి తదితరులు ఉన్నారు.

చాంద్రాయణగుట్టలో రోడ్ షో..

చాంద్రాయణగుట్ట: హైదరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మహ్మద్ వలీ ఉల్లా సమీర్ చాంద్రాయణగు ట్టలో శనివారం రాత్రి రోడ్ షో నిర్వహించారు. ఉప్పుగూడ, చాంద్రాయణగుట్ట, మిధానీల మీదుగా కొనసాగిన రోడ్ షోలో ఆయన ఓటర్లకు అభివాదం చేస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపిం చాలని అభ్యర్థించారు. కందికల్ గేట్ ప్రాంతంలో పార్టీ సీనియర్ నాయకుడు బాగేందర్ సింగ్‌కు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.

సత్కారం..

నాంపల్లి: నాంపల్లిలోని కాంగ్రెస్ సీనియర్ నేత మహ్మద్ ఇస్మాయిల్ అన్సారీ అలీయాస్ ఉర్దూ అన్సారీ నివాసంలో ఆ పార్టీ మైనార్టీ నేతలు హైదరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మహ్మద్ సమీర్ వలీ ఉల్లాను ఆదివారం సత్కరించారు. అనంతరం ఆయన భాగ్యనగర్ కాలనీ సొసైటీలో ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో డాక్టర్ లతీఫా, ఆఫ్రీన్, మహ్మద్ మసూద్ అలీ, శ్రీనివాసరావు, సాజీద్ బిన్ అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.


మహ్మద్ సమీర్ వలీ ఉల్లాను సత్కరిస్తున్న ఉర్దూ అన్సారీ

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

- రాష్ట్ర మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్
- హైదరాబాద్ అభ్యర్థి కె.మాధవీలత



ప్రచారంలో భాగంగా తమిళిసై, మాధవీలతకు చేపల వల, చేపలు అందిస్తున్న నాయకులు

గోల్కొండ: మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తానని బీజేపీ నాయకురాలు, రాష్ట్ర మాజీ గవ ర్నర్ తమిళిసై సౌందరరాజన్, హైదరాబాద్ అభ్యర్థి కె.మాధవీలత అన్నారు. కార్వాన్ డివిజ న్‌లోని సబ్జీమండిలో ఆదివారం నిర్వహించిన గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళనానికి వారు ము ఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ కులవృత్తుల వారికి ప్రత్యేక పథ కాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. దీనివల్ల తెలంగాణలో వేలాది మందికి ఎంతో ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. హైదరాబాద్ ఎంపీ స్థానం ఈసారి బీజేపీ కైవసం చేసుకుంటుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంగ పుత్ర సంఘం సభ్యులు వారికి చేపల వల, చేపలు బహుకరించారు. కార్యక్రమంలో తెలం గాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గడప శ్రీహరి, సంఘం నాయకులు శివరత్నం, వేణు బాబు, నిరంజన్‌బాబు తదితరులు ఉన్నారు.

హైదరాబాద్‌లో బీజేపీదే విజయం

గోల్కొండ: హైదరాబాద్ ఎంపీగా బీజేపీ అభ్య ర్థి కె.మాధవీలత భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఆ పార్టీ టోలిచౌకీ డివిజన్ అధ్య క్షుడు బి.శ్రీకాంత్‌చారి ధీమా వ్యక్తం చేశారు. టోలిచౌకీ డివిజన్ గోల్కొండ బంజారి దర్వాజ వద్ద సీనియర్ నాయకుడు పూర్ణచందర్‌రావు ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాధవీలత విజయానికి కలిసి కట్టుగా పని చేయాలని తీర్మానించారు. కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


గోల్కొండ బంజారిదర్వాజ వద్ద సమావేశమైన నాయకులు

గౌలిపురా డివిజన్‌లో..

గౌలిపురా: హైదరాబాద్ బీజేపీ అభ్యర్థి మాధవీలతకు మద్దతుగా భాగ్యనగర్ జిల్లా భారతీయ జనతా మజ్దూర్ మోర్చా కన్వీనర్ జమాల్‌పూర్ అశోక్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. గౌలిపురా డివిజ న్‌లోని మంగళ్‌ముఖి హనుమాన్ ఆలయం వెనుకాల, శాంతినికేతన్ స్కూల్ తదితర ప్రాం తాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకా లను ప్రజలకు వివరిస్తూ కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

మజ్లిస్ పార్టీకి పరాభవం తప్పదు

అబిడ్స్: పార్లమెంట్ ఎన్ని కల్లో మజ్లిస్ పార్టీకి పరా భవం తప్పదని హైదరాబాద్ బీజేపీ అభ్యర్థి మాధవీలత జోస్యం చెప్పారు. అబిడ్స్‌లోని బీజేపీ ఎన్నికల కార్యాలయంలో ఆదివారం జరి గిన ఆర్యవైశ్య సంఘం సమ్మేళనంలో ఆమె పాల్గొ ని ప్రసంగించారు. ఆర్యవైశ్యులతో పాటు అన్ని వర్గాల ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారన్నారు. మజ్లిస్ మతం పేరు చెప్పి గెలుస్తూ 40 ఏళ్లుగా పాతబస్తీని అభివృద్ధికి ఆమడ దూరం చేసిం దన్నారు. అక్కడ అభివృద్ధి జరగాలంటే తనను గెలిపిస్తే హైదరాబాద్‌ను దేశంలోని అగ్రగామి సిటీగా తీర్చిదిద్దుతానన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మక్క కృష్ణాగుప్తా, శ్యామ్‌సుం దర్ గుప్తా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఓటర్ స్లిప్పుల పంపిణీ

చార్మినార్: చార్మినార్ నియోజక వర్గ పరిధిలో ఓటరు స్లిప్పుల పంపిణీ కొనసాగుతోందని జీహెచ్ఎంసీ చార్మినార్ సర్కిల్–9 డిప్యూటీ కమిషనర్, నియోజక వర్గ ఏఆర్ఓ సరిత ఆది వారం ఓ ప్రకటనలో తెలిపారు. బూత్ లెవల్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ల పర్యవేక్ష ణలో ఇంటింటికీ వెళ్లి అందిస్తున్నామని పేర్కొ న్నారు. ఎవరికైనా ఓటర్ స్లిప్పులు అందకపోతే తమను సంప్రదించాలని ఆమె సూచించారు.

నియామకం


మాట్లాడుతున్న గుంజ శ్రీనివాస్

గన్‌ఫౌండ్రీ: మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజక వర్గ కాంగ్రెస్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ కో ఆర్డినేటర్‌గా ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గుంజ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు గాంధీభవన్‌లో ఆదివారం జరిగిన టీపీ సీసీ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ సత్తా చాటేందుకు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధం గా మల్కాజ్‌గిరి పార్లమెంట్ కో ఆర్డినేటర్లుగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.నర్సింహాగౌడ్, మంజులరెడ్డి, జి.రాఘవేంద్ర, కె.చిన్నారెడ్డిని నియమించినట్లు ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ కన్వీనర్ కపిలవాయి దిలీప్‌కుమార్ తెలిపారు.

చిన్నారి అదృశ్యం


మదియా బేగం

చాంద్రాయణగుట్ట: ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారి అదృ శ్యమైన ఘటన బండ్లగూడ పోలీ స్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరి గింది. అదనపు ఇన్‌స్పెక్టర్ సత్య నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. గౌస్‌నగర్‌కు చెందిన మహ్మద్ గౌస్ కుమార్తె మదియా బేగం (8)కు మానసిక పరిస్థితి సరిగా లేదు. శుభకార్యం ఉం డడంతో ఆదివారం మధ్యాహ్నం బంధువులు, కుటుంబ సభ్యులు ఇంట్లోనే ఉన్నారు. బాలిక ఆడుకుంటూ బయటకు వచ్చి కనిపించలేదు. కాసేపటికి గమనించిన కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం వెతికినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. కాగా పోలీసులు స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలు పరిశీలిస్తు న్నారు. ఆచూకీ తెలిసిన వారు పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని వారు కోరారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

జియాగూడ: ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన కుల్సుంపురా పోలీస్‌స్టే షన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ.కృష్ణవేణి తెలి పిన వివరాల ప్రకారం.. కార్వాన్ బాంజావా డిలో నివసిస్తున్న బీసా సునీత శ్రీధర్ దంప తులు. వీరిలో సునీత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి ని. పిల్లలకు సెలవులు కావడంతో రెండువా రాల క్రితం సునీత గుడిమల్కాపూర్‌లోని తల్లిగారి ఇంటికి వెళ్లింది. కాగా ఈ నెల 1వ తేదీన షుగర్ వ్యాధిగ్రస్తుడైన శ్రీధర్ ఉదయం 6 గంటల ప్రాంతంలో ఇంటి రెండో అంతస్తు బాల్కాని వద్ద నిల్చొని ఉండగా కండ్లు తిరగ డంతో పై నుంచి కింద పడ్డాడు. ఇంటిపక్క వ్యక్తి గమనించి శ్రీధర్ బంధువు శ్రీకాంత్‌కు తెలియజేయగా అతను వెంటనే గుడిమల్కాపూ ర్‌లో ఉన్న సునీతకు సమాచారం అందించాడు. శ్రీధర్‌కు తలకు తీవ్ర గాయాలు కావడంతో వెం టనే స్థానిక ప్రీమియర్ ఆసుపత్రికి అక్కడి నుం చి మెరుగైన చికిత్స కోసం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆదివారం పరిస్థితి విషమించి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.


పాల్గొన్న ఏబీసీ లాఫింగ్ క్లబ్ సభ్యులు, పబ్లిక్‌గార్డెన్ వాకర్స్


ఘనంగా నవ్వుల దినోత్సవం

నాంపల్లి: పబ్లిక్‌గార్డెన్స్‌లో ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏబీసీ లాఫింగ్ క్లబ్, పబ్లిక్‌గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ సం స్థ సంయుక్తాధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ నవ్వడం ఒక యోగమైతే, నవ్వకపోవడం ఒక రోగమని పేర్కొన్నారు. హాస్యంలో రోగ నిరోధక లాభాలు ఎక్కువగా ఉన్నట్లు వివ రించారు. క్యాక్రమంలో నాయకులు ఎస్వీ సత్యనారాయణ, వెంకటాచారి, పి.నరేందర్, అబ్దుల్ వహాబ్, న స్రీన్, మాహర్, మహ్మద్ యూసుఫ్, భరణి, మొహిసిన్ బిన్ ముబా రక్, హర్జిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఈసారి కాంగ్రెస్‌దే విజయం

హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి మహ్మద్ వలి ఉల్లా సమీర్

చార్మినార్/దూద్‌బౌలి: హైదరాబాద్ పార్ల మెంట్‌లో ఈసారి కాంగ్రెస్‌దే విజయమని ఆ పార్టీ అభ్యర్థి మహ్మద్ వలి ఉల్లా సమీర్ అన్నారు. బహదూర్‌పురా నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో ఆదివారం రోడ్ షో నిర్వహించారు. బహదూర్‌పురా పార్టీ ఇన్ చార్జి పులిపాటి రాజేశ్‌కుమార్, చార్మినార్ ఇన్‌చార్జి మహ్మద్ ముజీబ్ ఉల్లా షరీఫ్ తది తరులతో కలిసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బైక్‌లపై రాగా.. ఆయన ఓపెన్ టాప్ వాహనంపై నుంచి అభివాదం చేస్తూ.. దారిపొడవునా చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ..40 ఏళ్లుగా అధికారం చెలాయిస్తున్న మజ్లిస్ పాతబస్తీ అభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదన్నారు.


రోడ్ షో నిర్వహిస్తున్న అభ్యర్థి మహ్మద్ వలి ఉల్లా సమీర్

పోలీసుల విస్తృత తనిఖీలు

గోల్కొండ: గోల్కొండ, టోలిచౌకీ డివిజ న్లలో గోల్కొండ డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ గోల్కొండ, లంగర్‌హౌజ్ పోలీ సులతో కలిసి ఆదివారం వాహనాలు, పాన్‌షాపులు, కిరాణాషాపుల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ధ్రువీకరణప త్రాలు లేని బైక్‌లను స్వాధీనం చేసుకు న్నారు. అలాగే మైనర్లు నడుపుతున్న వాహ నాలను సీజ్ చేసి మైనర్లకు కౌన్సెలింగ్ నిర్వ హించారు. అలాగే గుట్కా, జర్దా డబ్బాలు, ప్యాకెట్లను పట్టుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట గోల్కొండ ఇన్‌స్పెక్టర్ పి.సైదులు, ఎస్సై మహ్మద్ సఫీయుద్దీన్ తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న గోల్కొండ డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్

అవినీతిపరులను దూరంగా ఉంచాలి


శిల్పాపార్కులో మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

రాయదుర్గం: అవినీతి కార్యకలాపాలకు పాల్పడే వారిని ప్రజలు దూరంగా పెట్టాలని బీజేపీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిపై ఆయన పలు ఆరోపణలు చేశారు. గచ్చిబౌలి డివిజన్‌లోని ఖాజాగూడలోని గ్రీన్ గ్రేస్ అపార్ట్‌మెంట్స్, శిల్పాపార్కులో ప్రచారం చేశారు. అనం తరం క్లబ్ హౌజ్ లో ఆయన మాట్లాడారు. ఎంపీ రంజిత్‌రెడ్డి గతంలో పౌల్ట్రీకి సంబం ధించి పలు అవకతవకలకు పాల్పడ్డారని ధర తక్కువగా ఉండే చిన్న కోడిగుడ్లను అంగన్ వాడీ కేంద్రాలకు, ప్రభుత్వ స్కూళ్ళకు సరఫరా చేసి డబ్బులు వెనకేసుకున్నారని అన్నారు. అలాగే శేరిలింగంపల్లి ప్రాంతంలో భూకబ్జాకు పాల్పడ్డారని విమర్శించారు. నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి ఉన్న వారికి అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్‌యాదవ్, సీనియర్ నాయకుడు రాధాకృష్ణయాదవ్, పలువురు ఐటీ ఉద్యోగులు, గేటెడ్ కమ్యూనిటీవాసులు, నాయకులు పాల్గొన్నారు.

మియాపూర్‌లో..

మియాపూర్: బీజేపీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఆయన సోదరి అనితారెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి మియాపూర్‌లో బీజేపీ రాష్ట్ర నాయ కులు రవికుమార్ యాదవ్ ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నగేష్, మాణిక్‌రావు, లక్ష్మణ్,సత్యనారాయణ, రాజు, యాదగిరి, శివ,సురేష్ పాల్గొన్నారు.

గోపన్‌పల్లిలో సమావేశం

రాయదుర్గం: శేరిలింగంపల్లిలో బీజేపీ భారీ మెజార్టీ సాధించడం ఖాయమని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గోపన్‌పల్లిలో ఆదివారం సాయం త్రం బీజేపీ నాయకులు, కార్యకర్తల సమా వేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రకౌన్సిల్ సభ్యుడు వసంతకుమా ర్‌యాదవ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సోదరి శ్రవ ణ్యారెడ్డితో కలసి ఆయన మాట్లాడారు.

ఎన్టీఆర్‌కాలనీలో ప్రచారం

బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలి పించాలని కోరుతూ ఎన్టీఆర్‌కాలనీ, తాజ్ నగర్, సోఫాకాలనీలో ప్రచారం చేశారు. కాలనీ సొసైటీ అధ్యక్షుడు విఠల్ ఆధ్వర్యం లో సొసైటీ సభ్యులు ఇంటింటికి వెళ్ళి బీజేపీ కరపత్రాలను అందించి ఓటు వేయాలని కోరారు.

కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే


అంజన్‌కుమార్ యాదవ్‌ను సన్మానిస్తున్న గోకరణ్ సింగ్ తదితరులు

అబిడ్స్: కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ మాజీ ఎంపీ, రాష్ట్ర అగ్ర నాయకుడు ఎం.అంజన్‌కుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. గోషామహల్ నియోజకవర్గ కాంగ్రెస్ మీడియా ఇన్‌చార్జి గోకరణ్ సింగ్‌తో పాటు పలువురు నాయకులు ఆదివారం ఆయనను కలిసి సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలోని దాదాపు 15 ఎంపీ సీట్లలో కాంగ్రెస్ జెం డా ఎగరవేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అయోధ్యకు పయనం


అయోధ్యలో గోషామహల్ కార్పొరేటర్ లాల్‌సింగ్, స్థానికులు

అబిడ్స్: గోషామహల్ బీజేపీ కార్పొరేటర్ లాల్‌సింగ్ ఆధ్వర్యంలో దాదాపు 150 మంది ఆదివారం అయోధ్యకు తరలి వెళ్లారు. ఈ సం దర్భంగా లాలాసింగ్ మాట్లాడుతూ అందరిని ఉచితంగా తీసుకెళ్తు న్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ ఆలయ నిర్మాణం చేపట్టి కోట్లాది మంది హిందువుల కలను నెరవేర్చారని పేర్కొన్నారు.

ఘనంగా జాతీయ సంగీత నృత్య వేడుకలు



నృత్య గురువు ప్రసన్న రాణిని సత్కరిస్తున్న ప్రతినిధులు

గన్‌ఫౌండ్రీ: విజయ మాధవి సేవా సాంస్కృతిక అకాడమీ ఆధ్వర్యం లో భాగ్యనగ బ్రహ్మోత్సవం పేరిట ఆదివారం రవీంద్రభారతీలో జాతీయ సంగీతనృత్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ నృత్య గురువు విశ్రాంత ప్రొఫెసర్ ఆర్.ప్ర సన్న రాణి మాట్లాడుతూ.. నేటి తరానికి శాస్త్రీయ, సంగీత కళలపై మక్కువ కల్పించాలని సూచించారు. అనంతరం పలువురు నృత్య గురువులను సన్మానించారు. అంతకుముందు చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.స్వప్న, డాక్టర్ అనంత లక్ష్మి, సంస్థ వ్యవస్థాపకులు విజయ మాధవి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

రచయిత చంద్రశేఖర్ వర్ధంతి


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆంజనేయరెడ్డి తదితరులు

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రచయిత చంద్రశేఖర్ వర్ధంతి సభను ఆదివారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాసిన కుల నిర్మూలన పుస్తకాన్ని ఆవిష్కరిం చారు. అనంతరం విశ్రాంత ఐపీఎస్ అధికారి సీహెచ్ ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ.. కుల నిర్మూలనపై రచయిత రాసిన పుస్తకాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. అనంతరం ఆయన పేరు మీద రూపొందించిన బుద్ధ భూమి ప్రత్యేక సంచికను విడుదల చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి పీఎస్ఎన్ మూర్తి సి.పరంధాములు, ఈమని శివనాగిరెడ్డి, కేకే రాజతో పాటు రచయిత కుటుంబ సభ్యులు, బీఎస్ఐ కమిటీ సభ్యులు తదిత రులు పాల్గొన్నారు.

చార్మినార్ వద్ద వెలవెల..


ఆదివారం మధ్యాహ్నం సందర్శకులు లేక వెలవెలబోతున్న చార్మినార్ కట్టడం

చార్మినార్: భానుడి భగభగలతో పాతబస్తీలోని పర్యాటక ప్రాం తాలు వెలవెలబోయాయి. ఆదివారం సెలవు రోజు అయినప్ప టికీ మధ్యాహ్నం వరకు పర్యాటకుల సంఖ్య అనూహ్యంగా తగ్గింది. తిరిగి సాయంత్రం 4 గంటల తర్వాత మళ్లీ సంద ర్శకుల తాకిడి కనిపించింది. చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజి యం, చౌమహల్లా ప్యాలెస్, జూ పార్కు, నిజాం మ్యూజియం, మక్కా మసీదును సందర్శించి కాలక్షేపం చేశారు. సెల్ఫీలు దిగి సరదాగా గడిపారు. చిరు వ్యాపారాలు సైతం కొనసాగాయి.